# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు




100 ఫీట్ల రోడ్డుపై ఇష్టారాజ్యం | 2


సంపుటి : 01 | సంచిక : 199 | వరంగల్ | ఆదివారం, 17 మే 2026 | పేజీలు : 02


## మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లను సజావుగా..

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**పాలకుర్తి వాణి, జనగామ :** శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. గన్ని బ్యాగుల నిల్వలు, హమాలీల అందుబాటు, గోదాముల సామర్థ్యం, రవాణా, తదితర వివరాల గురించి అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో కొనసాగుతున్న మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో డీఆర్డీవో భాస్కర్, మార్క్ఫెడ్ డీఎం చంద్రశేఖర్, డీసీఓ కోదండరాములు, డీఎంఓ రామకృష్ణ, అదనపు డీఆర్డీవో నూరుద్దీన్, పౌరసరఫరాల సంస్థ డీఎం హతిరామ్, జిల్లా మార్కెటింగ్ అధికారి రామకృష్ణ, డీసీఎస్ఓ సురేష్ రెడ్డి, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోనీ, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 24 నుంచి జులై 25 వరకు

# ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**జనగామ, పాలకుర్తి వాణి:** జిల్లాలో జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్న ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ (SIR) ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లాల ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్ఐఆర్ మ్యాపింగ్ పురోగతి, ఇంటింటి ఎస్ఐఆర్ ప్రక్రియ గురించి సమీక్షించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి హాజరయ్యారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్నారన్నారు. ఈ సమయంలో బీఎల్ఓలు ఇంటింటి సర్వే నిర్వహించి, ఎన్యూమరేషన్ ఫారాల ద్వారా వివరాలు సేకరిస్తారన్నారు.





WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



## 100 ఫీట్ల రోడ్డుపై ఇలా ఇష్టానుసారంగా..

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి:** నియోజకవర్గ కేంద్రంలో చౌరస్తా నుంచి నలువైపులా 100 ఫీట్ల రోడ్డు ఉంది. కానీ వాహనదారులు ఇష్టానుసారంగా రహదారులపై పార్కింగ్ చేయడంతో 100 ఫీట్ల రోడ్డు కాస్త 20 ఫీట్లు గా మారిపోయింది. ముఖ్యంగా ఇతర గ్రామాల నుంచి పాలకుర్తికి వచ్చే ప్రజలు ఇష్టానుసారం గా రోడ్లపై పార్కింగ్ చేస్తున్నారు. దీంతో రహదారులపై నడవలేని దుస్థితి నెలకొంటుంది. పాలకులు, అధికారులు చొరవ తీసుకోవాలని పట్టణ వాసులు, పాదాచారులు కోరుతున్నారు.


## బండి భగీరథ్‌ను అరెస్టు చేయాలి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరద్ బాలికపై అత్యాచారం ఆరోపణల నేపథ్యంలో వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ రైతాంగ సైదా పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల మంజుల డిమాండ్ చేశారు శనివారం జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ చట్టం అందరికీ సమానమేనని బండి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో చిట్యాల సంధ్యారాణి. అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కారులకు తగిన గుర్తింపు ఇవ్వాలి

### TS జీసీసీ మాజీ చైర్మన్ అభిమాన్ గాంధీ నాయక్ ధరవత్

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు కే కేశవ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిఓ నెంబర్. 679 జరిచేసిన విషయం విధితమే.కాంగ్రెస్ పార్టీ గత సాధారణ ఎన్నికల్లో తెలంగాణ మహోద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇల్లు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు పారితోషకం మరియు హెల్త్ కార్డు తో పాటు ఇతరాత్ర సదుపాయాలను కల్పిస్తామని ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని జీసీసీ మాజీ చైర్మన్ అభివాన్ గాంధీ నాయక్ ధరావత్ అన్నారు.ఉద్యమకారులకు మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యమకారులను గుర్తించి వారికి తగిన గుర్తింపునిస్తామని చెప్పి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. ఉద్యమ



కారుల గుర్తింపు కొరకు కమిటీ. ఆ కమిటీకి కాలక్రమం లేకుండా వెయ్యడం అనేది తెలంగాణ ఉద్యమకారులను కించపరిచే విధమైన దుస్చర్య తెలిపారు.




## ప్రజా సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ సహాయ కేంద్రం

జిల్లా ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో 24×7 టోల్ ఫ్రీ సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వరి సేకరణ, తాగునీటి సరఫరా, గ్యాస్ సరఫరా, ఇంధన సరఫరా, తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించి, వెంటనే పరిష్కార చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341